# ప్రతి మానవుడు సేవకుడే అనే భావము పెంపొందించుకోవాలి

ప్రేమస్వరూపులారా!

ప్రతి మానవుడు యీ జగత్తునందు స్వార్థస్వప్రయోజనములకై జీవించుచున్నాడేగానీ, పరార్థముకొరకు జీవించటంలేదు. మానవుడు సమాజముతోకూడినవాడేగానీ, సంకుచితమైన భావముతో కూడినవాడు కాదు. ఈనాడు సంస్థలను స్థాపించటములో అంతరార్థమును ప్రతి వ్యక్తి గుర్తించవలసి ఉంది. ఈ సంస్థలు స్వార్థమును, ఒక వ్యక్తియొక్క పేరు, ప్రతిష్ఠలను పెంచుకునే నిమిత్తము ఏర్పడినవి కాదు. పదిమందిలో తాను గొప్పవాడు కావాలని ఒక వ్యక్తి ఆశించే నిమిత్తము ఏర్పడినవి కాదు.

**మనిషికి ఆదర్శము ప్రధానముకాని, ఆకర్షణ కాదు**

ప్రపంచములో ఎవరైనా ఒక వ్యక్తియొక్క పేరు రెండు మార్గములలో ప్రకటితమవుతున్నది. ఒకటి పవిత్రమైన కార్యములాచరించి, పరోపకార నిమిత్తమై జీవించి పేరు తెచ్చుకొనుట. రెండవది చెడ్డ కార్యములు చేసి తనయొక్క పేరును ప్రచురింపచేసుకోటం. చెడ్డవాని పేరును జగత్తులో స్మరిస్తూ ఉన్నారు. మంచివాని పేరునుకూడను జగత్తులో విశ్వసిస్తున్నారు. అనగా మంచి మనిషిని ఆదర్శమూర్తిగా సమాజము గుర్తిస్తుంది. చెడ్డ మనిషికి ఆకర్షణను చేకూరుస్తారు. అయితే, మనిషికి ఆదర్శము ప్రధానముకానీ, ఆకర్షణ కాదు. హిందూ చరిత్రయందు రాముని పేరు జగత్ వ్యాప్తి అయింది. రావణుని పేరుకూడను జగత్వ్యాప్తి అయింది. అదే విధముగనే క్రిష్టియను మతములోకూడను జీసస్ పేరు జగత్ వ్యాప్తి అయినది. దానితోబాటు జూడాస్ పేరుకూడను జగత్ వ్యాప్తి అయినది. ఈనాడు రాముని పేరు స్మరించినంతమాత్రమున

sri sathyasai vachanamrutam

మనిషి గౌరవింపబడుతున్నాడు. జనులు వారికి నమస్కరిస్తున్నారు. అలాగే రావణుని పేరు విన్నంతనే వాడు దుష్టుడని అలక్ష్యముగా చీదరించుకుంటున్నారు. అదే విధమున జీసస్ పేరు వినినంతనే He is a great man and Ideal man అని respect అందిస్తున్నాము. జూడాస్ పేరు వినిన వెంటనే యితను ద్రోహి మంచివానిని హింసించటానికి పూనుకున్నవాడు అని అతనిని అలక్ష్యముగా చూస్తున్నారు, అవమానపరుస్తున్నారు.

**మానవుని పతనము గావించేది అసూయ, అహంకారము**

సమాజానికి ఆదర్శవంతమైన జీవితాన్ని అందించి సామాజిక జీవితమును పరివర్తన చేసే నిమిత్తము మన సంస్థలు ప్రారంభించినాము. మానవుని పతనము గావించేవి రెండు-ఒకటి అహంకారము, రెండవది అసూయ. కళకళలాడుతున్న వృక్షమును ఒక్క క్షణములోపల నిర్మూలము గావించటానికి కారణము ఏమిటి? అసూయ అనే వేరుపురుగు, అహంకారము అనే చీడపురుగు. ఈ రెండూ చేరి వృక్షాన్ని నాశనము చేస్తున్నాయి. అదే విధముగా మానవజీవిత వృక్షములో అసూయ చేరి మానవత్వమును నిర్మూలము గావిస్తున్నది. అహంకారము బయట ప్రకటితము గావించుకుంటూ మానవత్వమును పూర్తిగా మరుగు చేస్తున్నది. కనుక, మన సంస్థలోపల అసూయ, అహంకారములు రెండింటిని దూరము చేసి విశాలమైన సామాజిక భావమును పెంచుకోవాలి. ఈ అసూయ, అహంకారములు రెండూ ఉండిన వ్యక్తి సమాజములో ఉండటానికి వీలు లేదు. అలాంటివాడు తాను చెడటమే కాకుండా, సమాజముయొక్క పేరుప్రతిష్ఠలుకూడా పాడు చేస్తాడు. కనుక, సాధ్యమైనంతవరకు యీ అసూయ, అహంకారములను తగ్గించుకోటానికి తగిన కృషి చెయ్యాలి. ప్రతి మానవుడుకూడను సేవకుడే! ఇందులో మాష్టరు అనేవాడు ఎవ్వరూ లేడు.

**తెలిసో, తెలియకో ప్రతి వ్యక్తి ఒకరికొకరు సేవకులేగాని, నాయకులు కాదు**

ఒక చిన్న కథ. ఒక మహారాజు తన పాత స్నేహితునితో ముచ్చటిస్తున్నాడు. ముచ్చటిస్తూ 'చూడు! స్నేహితుడా! నేను మాష్టరును. దేశములోని ప్రజలంతా నాయొక్క సేవకులు. నాకు ఏం తక్కువ లేదు. ధనమునందుగానీ, బలమునందుగానీ, కీర్తియందుగానీ,



sri sathyasai vachanamrutam

అధికారమునందుగానీ ఏమీ తక్కువ లేదు. నేను ఎవ్వరికి లొంగవలసిన అవసరము లేదు. అందరు నాకు సేవ చేయవలసినదేగానీ, నేను ఎవరికి సేవకుడను కాదు,' అన్నాడు. నవ్వినాడు అది విని ఆ స్నేహితుడు. 'రాజా! మీరు పొరబడుతున్నారు. ఈ లోకములో రాజు మొదలు రైతువరకు, పామరుడు మొదలు పరమహంసవరకు ప్రతి వ్యక్తి సేవకుడే గానీ, నాయకుడు కాదు' అన్నాడు. 'దైవము ఒక్కడే మాష్టరు' అని చెప్పాడు. 'నేనెప్పటికి సేవకుడను కాను' అన్నాడు, రాజు. అప్పుడు యీ పాత స్నేహితుడు చెప్పాడు: 'అయ్యా! మీరు యింత అహంకారముతో విఱ్ఱవీగటము వెఱ్ఱితనము. అందరూ సేవకులమే! దీనిని ప్రజలతో ఋజువు చేయించగలను' అన్నాడు. రాజు 'నీకు రెండు రోజులు టైము యిస్తున్నాను. నేను సేవకుడనా? మాష్టరునా? అనేది ప్రజలే తేల్చాలి. రెండు రోజులలో నీవు ఋజువు చేయకపోతే నా రాజ్యమునుండి నిన్ను బయటకు పంపుతాన'న్నాడు. 'చిత్తము రాజా! రాజు తలచుకుంటే యేమైనా చేయవచ్చు. కానీ నేను చెప్పేది సత్యము. మీరు నమ్మినా, నమ్మకపోయినా, నన్ను రాజ్యములో ఉంచినా లేక తరిమినా నా సత్యము మారద'న్నాడు. సరే నీకు టైమిచ్చాను పొమ్మన్నాడు. స్నేహితుడు చేతి కఱ్ఱ సహాయముతో నడుచుకుంటూ పోతున్నాడు. యీ రాజుకు సరైన బుద్ధి నేర్పాలనుకున్నాడు. స్నేహితుడనగా ఏమిటి? మిత్రుని క్షేమాన్ని కోరేవాడే నిజమైన మిత్రుడు. కానీ, కొంతమంది స్నేహితులు తాత్కాలికముగా ఈ సత్యము విశ్వసించక కొంతవరకు స్నేహాన్ని నటిస్తుంటారు. కానీ, సత్యమైన వాక్కును విశ్వసించినవాడు జీవితమంతా వారితో స్నేహముగానే ఉంటాడు. ఈ పాత స్నేహితుడు అలాంటి సత్యానికి కట్టుబడి ఉన్నవాడు. రాజు అనుమతిస్తే తాను యింక వెళ్లిపోతానన్నాడు. సరే పొమ్మని ఆజ్ఞాపించాడు రాజు. పోతూ పోతూ తన చేతిలోని కఱ్ఱ క్రిందకు జారిపోయింది. 'అయ్యో! నేను వంగలేను. ఎవ్వరూ యిక్కడ సేవకులు లేరే! కఱ్ఱ లేక ఒక్కడుగు కూడా ముందుకు వేయలేనే! ఏమి చేసేది?' అని యోచన చేస్తున్నాడు. రాజు ప్రశ్నించాడు 'మిత్రమా! నీవు ఏమి అలోచిస్తున్నావు?' అని. 'నా కఱ్ఱ జారి క్రిందపడిపోయింది. నేను కఱ్ఱలేక ఒక్కడుగుకూడా ముందుకు వేయలేను. ఎవరూ నాకు సహాయము చేసేవారు లేర'న్నాడు. 'నీవు చింతించకు. నేను నీకు సహాయము చేస్తాను' అని ఆ కఱ్ఱను తీసి యిచ్చాడు, రాజు. వెంటనే ఆ కఱ్ఱ

sri sathyasai vahini

చేతిలో పట్టుకుని స్నేహితుడు 'రాజా! ప్రస్తుతము నీవు నాకు సేవకుడవు,' అన్నాడు. కష్టసమయములో నీవు నాకు సహాయము చేశావు. సహాయమనగా సేవ. నేను ఎవరికి సేవకుడను కానని అహంకారముతో ఉచ్చరించావు. యిప్పుడు చేతకాని నాకు కట్టినందించి సహాయము చేశావు. యిప్పుడు నేను మాష్టరు, నీవు సేవకుడవు' అన్నాడు. ఈ విధంగా తెలిసో తెలియకనో ప్రతి వ్యక్తి ఒకరికొకరు సేవకులేగానీ నాయకులు కాదు. ఎంతవరకు తాను సహాయము చేయగలడో. అంతవరకు అతను సేవకుడు.

**భగవంతుడొక్కడే ప్రతిఫలాపేక్ష లేకుండా అందరిని ప్రేమిస్తాడు**

ప్రపంచములో ప్రతి వ్యక్తి యేదో ఒక వాంఛను మనసునందుంచుకొని కార్యాన్ని ప్రారంభిస్తూ ఉంటాడు. ఏదో ఒక ప్రతిఫలమును తాను వాంఛించే మరొకరిని ప్రేమిస్తూ ఉంటాడు. ప్రతిఫలాపేక్ష లేకుండా పరులను ప్రేమించే వ్యక్తి జగత్తులో కానరాడు. కనుక, ప్రతిఫలాపేక్ష కలిగి జీవించే ప్రతి మానవుడుకూడను సేవకుడే! భగవంతుడు ఒక్కడే ప్రతిఫలాపేక్ష లేకుండా అందరిని ప్రేమిస్తున్నాడు. కనుక, అతను ఒక్కడే మాష్టరు. ప్రతిఫలాపేక్షలేనివాడు మాష్టరు. ప్రతిఫలాపేక్షతో చేసినవాడు సేవకుడు. కనుక అందరూ సేవకులే! World is like a stage, all are actors. Only God is Director. యజమానులమని భావించి, శ్రీమంతులమని విశ్వసించి, అధికారులమని విఱ్ఱవీగి మనము సేవలో వెనుకంజ వేస్తున్నాము. కానీ యిది సరైనది కాదు. 'నేను సేవ నిమిత్తమై ఆవిర్భవించానేగానీ మాష్టరుగా జీవించేకోసం కాదు. నేను యితరులకు సేవ చెయ్యాలి. సేవా భావమునందే నాకు ఆనందమున్నదిగానీ అధికారభావములో ఆనందము లేదు,' అని ప్రతి ఒక్కరు విశ్వసించాలి. ధనము మనకు కొంతవరకు ఈ ప్రపంచములో సహాయమునందిస్తున్నది. కాని, ఈ ధనము మన ఆకలి తీర్చటము లేదు. అన్నము మాత్రమే ఆకలిని తీరుస్తున్నది. ధనము అందాన్ని చేకూర్చటం లేదు, మనకు. మన గుణమే అందాన్నిస్తున్నది. కనుక, సర్వము విశాలమైన హృదయమునందే చేకూరుతుంది. యీనాడు మనము సరైన స్థితిలో లేక, శాంతిసుఖములు అనుభవించలేక, అనేక విధములైన అశాంతికి గురౌతున్నామంటే దీనికి కారణం ఏమిటని ఒక ప్రశ్న వేసుకోవాలి?



srisathyasaivachanamrutam

చిన్న ఉదాహరణము. ఒక యింటిలో ముగ్గురు వ్యక్తులు నివసిస్తున్నారు. తల్లి, తండ్రి, కొడుకు. యీ ముగ్గురు కలసిమెలసి అన్యోన్యముగా ఒకరినొకరు అనుసరించి జీవించినప్పుడు ఆ యింటికంటే స్వర్గము మరొకటి లేదు. యీ ముగ్గురిలోపల ఏదైనా కొంచెం అభిప్రాయభేదాలు ప్రారంభమవుతే యింక ఆ యింటికంటె నరకము మరొకటి లేదు. ఒకరు అవునంటే యింకొకరు కాదంటారు. 'దేహో దేవాలయ ప్రోక్తో జీవో దేవ స్సనాతనః'. దేహము ఒక గృహము. యీ గృహములోపల ముగ్గురు నివసిస్తున్నారు. మనస్సు, వాక్కు, క్రియ. యీ ముగ్గురు కలసిమెలసి ఉండినంతవరకు యీ దేహములోపల ఆనందము ఉట్టిపడుతూ ఉంటుంది. యీ మూడింటిలోపల భేదము కలిగి మనస్సు ఒకవైపున, వాక్కు మరొకవైపున, క్రియ యింకొకవైపున పోతే యింతకంటే నరకము మరొకటి లేదు. కనుకనే మానవత్వమునకు ప్రధానమైనవి unity, purity, Divinty. యీ మూడింటి ఏకత్వమే నిజమైన Divinity. ఈ unity వలనే purity ఏర్పడుతుంది. ఈ purity నే Divinity వద్దకు చేరుస్తుంది. కనుక యూనిటీనుండి ప్యూరిటీ, ప్యూరిటీనుంచి డివినిటీ!

**మానవాళికి సుఖ, శాంతులు చేకూర్చే నిమిత్తమే సత్యసాయి సంస్థలు స్థాపించటం జరిగింది**

యూనిటీ కావలెనంటే మనస్సు, వాక్కు, క్రియ మూడింటియొక్క ఏకత్వము కావాలి. దీనినే ఆధ్యాత్మికమార్గములో త్రిపుటి అన్నారు. ఈ మూడింటియొక్క ఏకత్వము కావాలి. కేవలం ఆధ్యాత్మికంగానే కాదు, లౌకికంగానే కాదు, సామాజికంగానే కాదు, యావజ్జీవితమునకే యీ మూడింటియొక్క ఏకత్వము శాంతిభద్రతలు చేకూరుస్తుంది. యీనాడు మానవునకు శాంతి అత్యవసరము. ఈ శాంతిని చేకూర్చే నిమిత్తమే సంస్థలు స్థాపించాము. అంతేగానీ సాయియొక్క పేరు ప్రతిష్ఠలుకొరకు, ప్రచారముకోసమనికానీ లేక యింకో విధమైన దానికోసమనికానీ, చేసినవి కావు. 'లోకాః సమస్తా సుఖినోభవంతు' అందరు సుఖముగా ఉండాలి. అనేక సంస్థలు జగత్తులో ఉంటున్నాయి. కానీ అన్ని సంస్థలవలె మన సాయి సంస్థలు ఉండకూడదు. ఐకమత్యముతో పని చెయ్యాలి. అందరూ అన్నదమ్ములవలె ఉండాలి. Brotherhood of man and fatherhood of God. కాని, యిది యీనాడు సక్రమంగా జరగటం లేదు. I am Coordinator, I know, do not talk యీ

sri sathyasai vachanamrutam

విధమైన పదములు మనం ఉపయోగించరాదు. You are a Coordinator, only in name, but you are a servant! మాష్టరు తప్పు చేస్తే సేవకులంతా తప్పు చేస్తారు. నేను మాష్టరునని కూర్చుంటే ఇంక ఎవరూ యితనిని అనుసరించరు. కనుక, మొట్టమొదట Coordinator నడుము వంచి మంచి పని చేయాలి. అప్పుడు మరొకరికి చెప్పటానికి హక్కు వస్తుంది. నీవు చేయకుండా మరొకరికి చెప్పటానికి నీకు హక్కు లేదు. ఎప్పుడు నీకు హక్కు లేదో నిన్ను వారు గౌరవించరు. ఏదో ఎదురుగా 'నమస్తే! నమస్తే! సాయిరాం! సాయిరాం!' అని చెప్పవచ్చును. కానీ మనసులోపల నీకు నిజమైన గౌరవాన్ని అందించరు.

**ఏది చేసినా దైవకార్యముగా భావించి చెయ్యాలి!**

నిజమైన గౌరవమును అందుకోవాలంటే మనం ఏది చెబుతున్నామో అది చేసి చూపించాలి. First be, next do, third tell. అంతే గానీ be and do లేకుండా చెప్పటానికి ప్రయత్నిస్తే అది నీకు గౌరవముగా ఉండదు. సత్యసాయి సంస్థలలో అందరు పాపం పని చేస్తున్నారు. కానీ, వారికి యీ ఆధ్యాత్మికములోపల 'ఏమిటి? ఎట్లా చెయ్యాల'ని విధి విధానం తెలియకుండా పోతుండాది. All are good; but తెలుసుకోటానికి అవకాశము లేదు. అందరు సేవ చెయ్యాలని ఉత్సాహపడుతున్నారు. కాని ఆ ఉత్సాహమునకు తగినట్లుగా అవకాశము ఎక్కడనుంచి వస్తున్నాది? Happiness is union with GOD. భగవంతునితో చేరి పని చెయ్యాలి. భగవంతుడు లేని స్థానమే లేదు. కనుక ఏది చేసినా దైవకార్యముగానే చెయ్యాలి. 'He is doing through this body. He is doing through this mind. He is doing through these hands.' ఈ విధంగా భావించి మనం చేస్తే అహంకారమునకు అవకాశమే లేదు. The body is negative, mind is a bundle of desires. ఇలా అనుకోవడం just an imagination. You are not the body, you are the Atma. Think like this. I am Atma, I am Atma. అప్పుడు నీవు ఎంత పనైనా చేయవచ్చు. ఎవరికో నేను సేవ చేస్తున్నానని మీరు భావించకూడదు. 'ఏది చేసినా నా కోసమే నేను చేస్తున్నాను' అనుకోవాలి. కారణం you are not the body, you are not the mind; you are Atma. You are everywhere. ఏకాత్మభావాన్ని మీరు గుర్తు పెట్టుకోవాలి. రామా,

sri sathyasai vachanamrutam

కృష్ణా, అల్లా, జీసస్ అని ఏమైనా చెప్పుకో, పేర్లు. కాని అందరు ఒక్కటే! రూపనామములు వేరైనప్పటికి దివ్యత్వము ఒక్కటేనని మీరు గుర్తించాలి. ఈ విధమైన భావముతో మనం సేవలో ప్రవేశించాలి. మనము అధికారాన్ని చలాయించకూడదు. నీవు ప్రేమతో బోధించి అందరిని సరియైన మార్గములోనికి తెప్పించవచ్చు. అధికారముతో పోయేటప్పటికి అక్కడ difference ప్రారంభమవుతుంది. అప్పుడప్పుడు మాటతీరు మారుతుంది. కాని హృదయము మారదు. Love to love, heart to heart. మధ్య మధ్య నేను కూడను చేసి చూపిస్తూ ఉంటున్నాను. విద్యార్థులకు 'బంగారు! అట్లా చేయకూడదు, యిట్లా చేయకూడదు' అని శాంతముగా చెప్పుతాను. ఒక్కొక్క సమయంలో పిల్లలు వినరు. 'ఏయ్ అలా చేయకూడదు' అని గంభీరంగా చెప్పుతాను. ఆ విధంగా చెప్పుటంవలన వారు మారతారు. కానీ, నా మనస్సులో మార్పులేదు. అదే విధానాన్ని మీరు ఉపయోగపెట్టాలి. అప్పుడప్పుడు మీ మాటతీరును మార్చండి. దేనికోసం? పనికోసం! పనిని లక్ష్యములో పెట్టుకొని మనము సేవ చేస్తూ పోతుంటే యీ జగత్తులో శాంతి లభిస్తుంది.

**అన్నిటికంటె పవిత్రమైన, ఉత్తమమైన సాధన సేవ ఒక్కటే!**

ప్రేమస్వరూపులారా! యీ సేవంతా ఒక సాధనే! ధ్యానం చేయటం, జపం చేయటం సాధన అనుకుంటున్నారు, మీరు. కాని అన్నింటికంటే ఉత్తమమైనది, పవిత్రమైనది సేవ ఒక్కటే! ధ్యానములో కూర్చుంటున్నాము, ఒక్క క్షణమైనా ఏకాగ్రతతో చేస్తున్నామా? జపము చేస్తున్నాము, ఒక్క క్షణమైనా ఏకాగ్రతతో చేస్తున్నామా? జపమాల తిరుగుతున్నది గానీ, ఇది కేవలము నిత్యజీవితములో ఒక భాగమే! ఆ విధంగా టైమ్ వృథా చేసే బదులు సమాజంలోనికి పోయి సేవ చేయి! ఆ సేవలో 'నేను భగవంతునికే సేవ చేస్తున్నాను,' అనుకో! సేవలో మొట్టమొదట అహంకారమును నిర్మూలం చెయ్యాలి. అందరూ సోదరభావముతో మెలగాలి. నాకున్న పెద్ద ధనము ఏమిటి? ప్రేమ ధనమే! అదే నిజమైన ఐశ్వర్యము. ప్రాపంచికమైన ధనము యీనాడు రావచ్చు, రేపు పోవచ్చు. కానీ ప్రేమధనము మాత్రము వస్తుంది, అభివృద్ధి చెందుతుంది. ఎప్పటికి పోదు. యీ సత్యాన్ని మనం గుర్తించాలి. ఈనాడు సమాజసేవలో స్వార్థము నిర్మూలము చేసి పరార్థము అభివృద్ధిపరచి



sri sathyasai vahinimutam

ఏకత్వాన్ని సమకూర్చాలి.

ఒక వ్యక్తి లోకమును యేనాడు చక్కదిద్దలేదు. అనేకమంది చేరినప్పుడే యీ జగత్తుకు సరైన పద్ధతి చేకూర్చవచ్చు. ఒక ఉదాహరణము. చేతిలో ఉన్న ఒక్కొక్క వేలు విడివిడిగా ఒక్కొక్క పని చేయగలదా? చేయలేదు. ఈ ఐదు వేళ్ళు చేరినప్పుడు ఏదైనా ఒక పని చేయవచ్చు. ఈ రుమాలును ఒక్క వేలు ఎత్తలేదు. కాని ఐదు వేళ్లు కలసి ఎత్తగలవు. అన్నీ చేరినప్పుడే దీనియొక్క విలువ. కనుక సాయి సంస్థలలో భజనమండలి, సేవాదళ్, మహిళా విభాగం, స్టడీసర్కిల్, బాల వికాస్ ఈ ఐదు చేరినప్పుడే ఒక్కటైపోతుంది. ఎవరి డ్యూటీ వారు చేస్తుంటే అన్నీ ఏకమైపోతాయి. 'నేను సేవ చేస్తున్నాను, అతను ఆర్డరు యిస్తున్నాడు. అతని పోష్టు పెద్దది, నా పోష్టు చిన్నది' అనే భావము పెట్టుకోవద్దు. నీ స్థానమునకు నీ పోష్టు పెద్దది. ఒక చిన్న ఉదాహరణము. రాకెట్సు ఉన్నాయి. దీనిలోపల అనేక రకములైన పనిముట్లు చేరినాయి. రాకెట్టు అంటే ఒక గొప్ప పెద్ద యంత్రమని పెట్టుకున్నారు. కానీ ఆ రాకెట్టులో నట్లు, బోల్టులు, స్ప్రింగులు, వైర్లు అన్నీ వాటి వాటి స్థాయిలో ఉంటున్నాయి. 'యింత పెద్ద యంత్రములోపల ఒక బోల్టు లూజ్ అవుతే ఏమి' అని చెప్పటానికి వీలులేదు. 'ఒక చిన్న పిన్ను లేకపోతే నష్టమేమి' అని అనకూడదు. ఆ చిన్న పిన్నుకూడ చాలా అవసరమే! ఆ పిన్ను లేక రాకెట్టు క్రింద పడి భస్మమైపోతుంది. అదే విధముగా సంస్థలోపల అందరుకూడను అంత బలమైనవారే! యితను పెద్దవాడు, యితను చిన్నవాడని భేదము పెట్టుకోకూడదు. ఈ సంస్థ అనే మిషన్‌లో అందరు ఎవరికి తగిన కర్తవ్యమును వారు నిర్వర్తించాలి. ఒకరు స్క్రూ కావచ్చు, ఒకరు నట్ కావచ్చు, ఒకరు పిన్ను కావచ్చు. ఒకరు బోల్టు కావచ్చు. కాని, అన్నీ యీ యంత్రమునకు అవసరమే! యీ విధంగా యూనిటీగా ఉండినప్పుడే ఎంత పనైనా చేయవచ్చు.

## స్వామిని ప్రేమించినందుకు స్వామి ఆదేశాలను పాటించాలి

ఇది ఒక రుమాలు. దీన్ని చించాలంటే చాలా కష్టం. కారణమేమిటి? అనేక దారములు ఏకమైపోయాయి. యీ విధంగా ఏకం కావటంవలన బలముగా ఉంటుంది. కానీ ఒక్కొక్క దారము తీసివేస్తే వేళ్ళతో త్రుంచి వేయవచ్చు. ఒకటి, ఒకటి విడిగా అయినప్పుడు



sri sathyasai vahini.org

సులభంగా త్రుంచి వేయవచ్చు. అన్నీ చేరినప్పుడు మంచి బలంగా ఉంటుంది. అలాగే ఒక్కొక్క వ్యక్తి, ఒక్కొక్క వ్యక్తి వేరు వేరు అయితే యీ సంస్థకు బలమే ఉండదు. అందరూ ఏకమైనప్పుడే మంచిబలము వస్తుంది. ఐకమత్యమే మహాబలము. ఐకమత్యమే అభివృద్ధికి మూలము. ఈ ఐకమత్యమే దేశముయొక్క సౌభాగ్యము. దేశముయొక్క సౌభాగ్యము ఆకాశమునుండి ఉట్టిపడదు. భూమినుంచి పుట్టి రాదు. కనుక అందరు ఐకమత్యముతో ఉండాలి. స్వామి అంటే మీకు చాలా ప్రేమ ఉంటున్నాది. కానీ అ ప్రేమకు తగినట్టుగా మీరు నడుచుకోవాలి. I love Swami అంటారు; but you are not following Swami's instructions. ఏమి ప్రయోజనము? స్వామిని ప్రేమించినందుకు స్వామి ఆదేశాలను ఆచరించాలి. మీలో కొంతమందికి భగవద్గీత తెలిసి ఉండవచ్చును, తెలియకపోవచ్చును. అర్జునుడు చాలా తెలివి గలవాడు. అతని తెలివితేటలు చాలా ఉత్తమమైనవి. కృష్ణుని దగ్గర తర్కవాదము చేశాడు. గీతలో రెండు అధ్యాయములవరకు వాదించాడు. కృష్ణుడు వింటూ కూర్చున్నాడు. ఇక అలసిపోయాడు. అర్జునుని సరకు అయిపోయింది. 'ఏమి అర్జునా! ఏమి నీ మాటలు తగ్గిపోయినాయా? యింక నేను మాట్లాడవచ్చునా? అని అడిగాడు. 'అవును స్వామీ! యిదంతా కేవలం సమయాన్ని వృధా చేయడం' అని ఒప్పుకున్నాడు, అర్జునుడు. అప్పుడు కృష్ణుడు 'నీ వాదనలన్నీ జ్ఞానానికి సంబంధించినవి. నీ జ్ఞానము సమముగా లేదు. యిది సమముగా ఉన్నప్పుడే మానవత్వము అభివృద్ధి అవుతుంది. ఈ జ్ఞానాన్ని నీవు skill చేయటం లేదు, kill చేస్తున్నావు. కనుక మొట్టమొదట నీ జ్ఞానాన్ని skill చెయ్యి. జీవితం సమముగా నిలుస్తుంది,' అని బోధించాడు. ఈనాడు జీవితమంతా సమస్థితిపైన ఆధారపడి ఉంటున్నది. సమస్థితి లేనప్పుడు జ్ఞానం నాశనం అయిపోతుంది. కనుక మొట్టమొదట జ్ఞానాన్ని skill చేయాలి. Skill అంటే ఏమిటి? పవిత్రమార్గములో ప్రవేశపెట్టటమే.

**See no evil, see what is good,**
**Talk no evil, talk what is good**
**Hear no evil, hear what is good**
**Think no evil, think what is good**
**Do no evil, do what is good**
**This is the way to GOD.**

srisathyasaivahini.in

మనము తెలిసియో, తెలియకో మన జ్ఞానాన్ని నాశనం చేసుకుంటున్నామేగాని నేర్పుతో ఉపయోగించటం లేదు.

ఆ తరువాత కృష్ణుడు పద్దెనిమిది అధ్యాయముల గీతను బోధించి చివరకు 'నీకు ఏది ఉచితమని తోస్తే దానిని అనుసరించు' అని చెప్పి వదిలి పెట్టాడు. అప్పుడు కృష్ణుడు చెప్పిన దానిని అనుసరించటానికే నిశ్చయించుకుని అర్జునుడు శరణాగతుడై 'కృష్ణా! కరిష్యే వచనం తవ' అనగా 'యిక నీ ఆజ్ఞ ప్రకారము నడచుకుంటాను. Whatever you tell, whatever you do it is good for me. I will follow.' అన్నాడు. అప్పుడే అర్జునుడు ఉన్నతస్థాయికి పోయాడు. భగవంతుని ఆజ్ఞకు Is it right or wrong? Is it good or bad అని discrimination చేస్తే మన skill, kill అయిపోతుంది. కారణము ఏమిటంటే God's command is selfless command. అది మీరు అర్థము చేసుకోటం లేదు. మీరు సంస్థలలో మంచిపని చేస్తే నాకు వచ్చిన ఆదాయమేమిటి ఉంటుంది? మీరు దానిని సరిగా చేయకుండా ఉంటే నాకు వచ్చిన నష్టమేమిటి ఉంటుంది? ఈ రెండూ మీకే! మంచిపని చేస్తే అది మీకే లాభము; చెడుపని చేస్తే అది మీకే నష్టము. నాకు లాభనష్టములు రెండూ లేవు. I am always happy. ఈ happy ని మీరు పొందాలనుకుంటే **follow me.** అనగా సంస్థల నిబంధనలను, నియమాలను చక్కగా అనుసరించండి. అప్పుడు అన్ని విధాలా, మానసికంగా, శారీరకంగా, సామాజికంగా, శాంతిభద్రతలు చేకూరుతాయి.

**ఈనాడు ప్రపంచమంతా ఇక్కడకు రావడానికి నా ప్రేమయే కారణం**

ప్రేమస్వరూపులారా! Past is past, it will not come back! Future is not sure, do not brood over the future; live in the present. This is not ordinary present. This is omnipresent. Past is in the present. Future is also in the present. Be happy, do good. నీవు present ను యోచన చేసుకో! Future, Past ను ఆలోచన చేయటంలో సమయాన్ని వృథా చేయవద్దు. 'ఈమె యిట్లా అనింది, ఆయన అట్లా అన్నాడు, యివంతా నీవు యోచన చేయనక్కరలేదు. Past is past, మీరు మరచిపోవాలి. ఒకరికొకరు ఏమైనా కొన్ని కఠినమైన మాటలతో ద్వేషము కలిగించి ఉంటే దానిని

మరచిపోవాలి. నీయొక్క మంచిని నీవు చూడు. 'Hellow, hellow' అంటుంటారు. ఏమిటి దీని అర్థం? లోపల hollow కావాలి. కానీ లోపల అంతా ద్వేషము పెట్టుకొని పైకి హాలో హాలో అంటే యేమి ప్రయోజనము? Hellow అనగా hollow నుంచి వచ్చినదే! లోపల hollow లేకుండా matter పెట్టుకొని hellow అంటే ఏమైపోతుంది? ఏదైనా హృదయమునుంచి రావాలి. అదే thoughts, words, action లయొక్క ఏకత్వము. యిది చేస్తే ఎంత సేవయైనా చేయవచ్చు. లోకమంతా మన హస్తగతము చేసుకోవచ్చు. ఒక చిన్న ఉదాహరణము. ఈనాడు ప్రపంచమంతా యిక్కడకు వస్తున్నారు. కారణం ఏమిటి? నా ప్రేమయే దీనికి కారణం. నేను చెప్పుతున్నాను. నేను చేస్తున్నాను. నేను అనుభవిస్తున్నాను. యీ మూడింటియొక్క తత్త్వమే మిమ్మల్ని రాబట్టుకోటానికి కారణము. అదే విధముగా మీరుకూడా messengers of God. మీలో కూడను యీ మూడింటి ఏకత్వము చేస్తే ప్రపంచమంతా సాయి సంస్థగా మారిపోతుంది. అందరు మీకు స్నేహితులైపోతారు. నోటితోనే స్నేహమవుతుంది. నోటితోనే స్నేహము చెడిపోతుంది. కనుక, మంచి పలుకులతో మనం స్నేహం చేసుకోవాలి. You can't always oblige; but you can always speak obligingly. కొంతమంది జన్మాంతర సంస్కారమువలన, అసూయ లేక అహంకారము లేక యింకే విధమైన చెడ్డభావాలచేత సంస్థలో ఒకరినొకరు వీడిపోతున్నారు. అలా ఉండకూడదు మనము. అందరు కలసిపోవాలి. Oh! he is Indian, he is American, he is German, he is Italian అని భేదాలు పెట్టుకోకూడదు మనం. జీసస్ చెప్పాడు All are one my dear son, be alike to every one. అందరు ఒక్కటే! 'ఏకోహం బహుస్యాం' ఈ ఏకత్వమే అన్నింటియందు ఉంటున్నది. 1 number, 9 number ఈ రెండింటిలో which is biggest number? In worldly sense, 9 is the biggest number. But, in spiritual sense, 1 is the biggest number. How? 1+1+1…=9. Without 'One', there is no 'Nine'. 9 number, only quantity. One is quality. Without quality no quantity!

**దేశసౌభాగ్యమును ఆశించి మనము సేవలో పాల్గొనాలి**

ప్రేమస్వరూపులారా! మీరందరు కలసిమెలసి దీనిని చక్కగా అభివృద్ధి చేయాలి.

srisathyasaivahini.org

దేశక్షేమముకోసమని మీరీ పనికి పూనుకోవాలి. యిది మీరు దేశానికి చేయగల నిజమైన సేవ. ఏ ప్రైమినిష్టరు, ప్రెసిడెంట్ చేయలేని పని మనం సేవలో చేయవచ్చు. గవర్నమెంటుతో యిది చేయటానికే వీలుకాదు. గవర్నమెంటుతో చేసేది కేవలము విభాగమే! సేవలో చేసేది అంతా ఏకత్వమే! కనుక, దేశముయొక్క సౌభాగ్యమును మనము ఆశించి సేవలో ప్రవేశించాలి. అన్ని దేశములు బాగుండాలి. ఎందుకంటే

**Nations are many, earth is one,**
**Stars are many, sky is one,**
**Jewels are many, gold is one,**
**Beings are many, breath is one**

ఈ రకంగా మనం పోవాలి. యిది నిజమైన యూనిటీ మరియు డైవర్సిటీ. నేను యిక్కడ ఉన్నాను, అయన అక్కడ ఉన్నాడు. మేము భిన్నంగా ఉన్నాము. కానీ, ఇద్దరూకూడా గాలి తీసుకోటం, విడచటం మాత్రం ఒకటే! శ్వాస ఒక్కటైనప్పుడు జన్మముకూడా ఒక్కటే! ఈ రకమైన ప్రేమచేత మనము సంస్థను అభివృద్ధి పరచుకొని, దినదినానికి పెంచి, మనలో సేవాభావమును అభివృద్ధిపరచుకోవాలి. మీలో చాలామంది హృదయపూర్వకంగా సేవ చేస్తున్నారు. కానీ తెలియనితనంలో కొన్ని పొరపాట్లు జరుగుతున్నాయి. మీ అందరకి సేవ చేయాలనే ఉత్సాహము వుంటున్నది. దానితోబాటు స్వామి ప్రేమను పొందగలిగినప్పుడు అది మీకు ఎంతో మేలు చేస్తుంది. మీకన్ని శక్తులను అందిస్తుంది. దేనికి విచారించకుండా ముందుకు సాగిపోండి. అది ముఖ్యం. అది మీకన్నివిధాల దిగ్విజయాన్ని సాధించిపెడుతుంది.

### భిన్నత్వములోని ఏకత్వము ఒక్క ప్రశాంతినిలయములోనే గోచరిస్తుంది

ఆధ్యాత్మికమార్గము యింత ఉత్తమమైనది. యింక దేనిలోను యీ ఆనందము, శాంతి మనకు లభించదు. ఒక్క ఆధ్యాత్మికమార్గములోనే లభిస్తుంది. లోకములో ఎన్నో ఆధ్యాత్మిక సంస్థలు ఉన్నాయి. వాటికి, సాయి సంస్థకు చాలా భేదముంటున్నాది. యిక్కడ అందరు ఒక్కతల్లి బిడ్డలుగా మసలుకుంటారు. అదే సత్యసాయి సంస్థయొక్క విశిష్టత. జర్మనీని చూస్తే

sri sathyasai vachanamrutam

చైనాకు యిష్టము లేదు. చైనాను చూస్తే అమెరికాకు యిష్టములేదు. కానీ ప్రశాంతినిలయములో జర్మన్లు, చైనీసు, రష్యన్లు, బ్రిటిషర్సు, అమెరికన్లు అందరు ఏకమైపోతుంటారు. ఒక్కొక్క షెడ్‌లోపల అందరు కలసి ఉంటున్నారు. అది విశిష్టత. ఆ విధమైన ప్రేమను మనం పెంచుకోవాలి. కనుక Unity in diversity ఎక్కడ ఉందంటే కేవలం ప్రశాంతినిలయములోనే! ఇరాన్ అంటే ఇరాక్‌కు పడదు. కాని, ఇరాన్‌వారు, ఇరాక్‌వారు కలసి ఒకే షెడ్‌లో ఉంటున్నారు. ప్రేమంటే అది! ఈ ప్రేమను మనం పెంచుకుంటే జగత్తంతా ఏకమైపోతుంది. Everything through Love;

**Start the day with love,**
**Fill the day with love,**
**Spend the day with love,**
**End the day with love,**
**This is the way to GOD.**

**What is the way to God? The best way to love God is to Love All, serve all! This the first message and last message also.**

**Happy life, peaceful life and divine life. I bless you, I love you.**

**(తేదీ 20-11-1992న కుల్వంత్ హాలులో భగవాన్ శ్రీ సత్యసాయిబాబావారి దివ్యోపన్యాసము)**

sri sathyasai vachanamrutam